అక్షరశక్తి

The Power of Pen

Evening Daily

సంపుటి: 20 | సంచిక: 326 | వరంగల్ | సోమవారం, 05 అక్టోబర్ 2026 | పేజీలు: 06

తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదు..

పాలకులు కమీషన్ ఏజెంట్లుగా మారారు

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక

ఉమ్మడి జిల్లాల కేంద్రంగా సన్నాహక సమావేశాలు పెడుతున్నాం..


ప్రజాస్వామికవాదులందరినీ కలుపుకొంటాం

రెండు మూడు నెలల్లో పార్టీ పేరు ఖరారు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సన్నాహాలు చేస్తున్నాం.

మాజీ మావోయిస్టు నేత, తెలంగాణ ఉద్యమకారుడ లంకా పాపిరెడ్డి

తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్



SPECIAL PAGE

ఒకవైపు స్వాతంత్ర్యోద్యమ నేపథ్యం ఉన్న కుటుంబం.. మరోవైపు చిన్నతనం నుంచే వామపక్ష భావజాల ప్రభావం.. అన్న మురళీమోహన్‌రెడ్డి అడుగుజాడల్లో ఉద్యమ బాట.. 14 ఏళ్ల ప్రాయంలోనే అండర్‌గ్రౌండ్ జీవితం.. అత్యవసర పరిస్థితుల సమయంలో జైలు జీవితం.. అనంతరం పీపుల్‌స్‌వార్ ఉద్యమంలో దళసభ్యుడి నుంచి సెంట్రల్ కమిటీ సభ్యుడి వరకు వివిధ బాధ్యతలు.. అనారోగ్య కారణాలతో 2008లో జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీల భాగస్వామ్యం.. ఇప్పుడు అదే ఉద్యమ నేపథ్యం నుంచి మరో రాజకీయ ప్రయాణానికి శ్రీకారం చుడుతున్నట్లు మాజీ మావోయిస్టు నేత, తెలంగాణ ఉద్యమకారుడు లంకా పాపిరెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజలు ఆశించిన మార్పు పూర్తిస్థాయిలో రాలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ఆయన.. ప్రజల మౌలిక సమస్యలైన విద్య, వైద్యం, ఉపాధిని కేంద్రంగా చేసుకుని కొత్త రాజకీయ వేదికను నిర్మించనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామిక పద్ధతిలో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని, తెలంగాణను లక్ష్యంగా చేసుకుని 'జన తెలంగాణ' దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని, ప్రజాస్వామికవాదులు, వివిధ వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లంకా పాపిరెడ్డి తన ఉద్యమ ప్రస్థానం, తెలంగాణ ఉద్యమ అనుభవాలు, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... - అక్షరశక్తి, ప్రధానప్రతినిధి

మా లక్ష్యం జన తెలంగాణ

ప్రజా సమస్యలే ఎజెండా.. విద్య, వైద్యం, ఉపాధిపై పోరాటం



ఎన్నికల సంఘం తీరుపై 'ఇండియా' కూటమి నిరసన

కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలని డిమాండ్


ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటోందని ఆరోపిస్తూ 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. - అక్షరశక్తి, హనుమకొండ

4

ట్రాఫిక్ విభాగంలో దీర్ఘకాలిక పోస్టింగులపై ఆరోపణలు

బదిలీల అమలుపై సందేహాలు.. వసూళ్ల ఆరోపణలపై విచారణకు డిమాండ్

ట్రాఫిక్ పోలీసు విభాగంలో విధుల కేటాయింపు, దీర్ఘకాలిక పోస్టింగులు, బదిలీల అమలు, అక్రమ వసూళ్లకు సంబంధించిన ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. రహదారులపై ఎండా, వానా లెక్కచేయకుండా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న సిబ్బంది ఒకవైపు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరికొందరు సిబ్బంది చాలాకాలంగా కార్యాలయాలు, ఉన్నతాధికారుల వద్ద విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తే అదనపు అలవెన్సులు లభిస్తాయనే కారణంతో కొందరు అదే విభాగంలో కొనసాగేందుకు ఆసక్తి చూపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. గన్‌మెన్లు, కోర్టు కానిస్టేబుళ్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా కొందరు దీర్ఘకాలంగా కొనసాగుతున్నారని, దీంతో క్షేత్రస్థాయి సిబ్బందిపై పని భారం పెరుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. - అక్షరశక్తి, హనుమకొండ క్రైమ్



4

అక్టోబర్ 11న అబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్ ఫెస్టివల్



అక్షరశక్తి, హన్మకొండ: సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అండ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 11న హన్మకొండ కిషన్‌పురలో భారీ అబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. కిషన్‌పుర లోని మాస్టర్జీ స్కూల్ ఆవరణలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనదలిచిన విద్యార్థులు అక్టోబర్ 10వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.నర్సరీ నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని సంస్థ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటీ తెలిపారు. చిత్రలేఖనంలో ముందస్తు అనుభవం లేకపోయినా, కళలు, రంగులపై ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందన్నారు.ఈ ఫెస్టివల్‌లో భాగంగా 100 మంది విద్యార్థులు ఒకే పెద్ద కాన్వాస్‌పై ఒక గంటలో సమిష్టిగా చిత్రకళను రూపొందించనున్నారు. కార్యక్రమానికి అవసరమైన చార్టులు, రంగులను నిర్వాహకులే అందించనున్నారు.పాల్గొనే ప్రతి విద్యార్థికి మెగా ఆర్టిస్ట్ సర్టిఫికేట్, మెడల్‌తో పాటు ప్రత్యేక బహుమతి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళలపై ఆసక్తి ఉన్నవిద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం 8143643337 నంబర్‌లో సంప్రదించాలని డాక్టర్ మంజుల సాగంటీ తెలిపారు.

టీఆర్ఎస్ జెండా పండుగ



అక్షరశక్తి, మరిపెడ: డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం రూప్‌సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో టీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ బాధ్యులు డా. బోడ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి కవితమ్మకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ పాంచజన్యం సూత్రాలైన ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక తెలంగాణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన సతీష్, శివాజీ, బిచ్చు వెంకటయ్య, ధర్మ జగమాల్, సరోజినమ్మ, అనిత, సరిత తదితరులు టీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర బంజారా విభాగం అధ్యక్షుడు కిషన్ నాయక్, నాయకులు సంతోష్, సాయి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



అక్షరశక్తి, సంగెం: మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.గ్రామ బీఆర్ఎస్ వార్డు మెంబర్ రౌతు అనిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు రౌతు శివకోటి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రౌతు వరదరాజు, నాయకులు రౌతు రవీందర్, అశోక్, వేణు, రాజు, నాగరాజు, మినుముల పరమాత్మ తదితరులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నమ్మకం కోల్పోయే నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పురం శ్రీనివాస్, ఎలుకుర్తి బుచ్చిరెడ్డి, గొపతి సారంగం, గొపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిజం జాతకం మార్చేనా?

ప్రింట్ మీడియా లేదా ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనల ఫండింగ్ ఎవరికీ ఎక్కువ, రెండు మీడియాలు చేసే పని ఒకటే వివిధ రకాలైన వనరుల నుంచి వ్యవస్థలోని సమాచారాన్ని సేకరిస్తూ ప్రజలకు తెలియజేయడమే మీడియా యొక్క కనీస బాధ్యత అది ప్రింట్ మీడియా నా ఎలక్ట్రానిక్ మీడియా నా అనేది కాదు వారికున్న శక్తి కొలది వారికి ఉన్న వనరుల రూపేనా గ్రౌండ్ రిపోర్ట్ ని తయారు చేస్తారు అలాగే ప్రజలకు అందించే ముందు తర్జనభర్జనలు జరిపి అవుట్ పుట్ ని బయటకి పంపుతారు, 0 ఉదాహరణకి విద్య వైద్యం రాజకీయాలు నేరాలు సినిమాలు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించలేని ఎంతో విలువైన సమాచారాన్ని సేకరిస్తుంది సేకరించిందే ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఇప్పటికీ పార్లమెంట్ రాజ్యసభ అసెంబ్లీ ఆఖరికి నగరం మున్సిపాలిటీలలో కూడా సర్వసభ్య సమావేశాల్లో ఆధారాలకు మొదటి రూపకంగా పేపర్ ని పట్టుకొని లేదా టీవీల లెటికాస్ట్ అయినా మాటలను పట్టుకొనే ప్రామాణికంగానే చూపిస్తారు ముఖ్యమంత్రి వరకు ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు మేయర్లు కార్పోరేటర్లు అందరికీ ఆధారమైందే ఈ ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా, వ్యవస్థలోని ఉద్యోగ నిరుద్యోగ సంఘాలకు మహిళలకు పిల్లలకు ప్రతి ఒక్కరిని సంఘటితం చేస్తూ చైతన్య పరుస్తున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల ప్రచారాల నిధులు ఎన్ని, పేరు పెద్దగా ఉన్న పేపర్ కో ఛానల్ కో ప్రచార ప్రకటన నిధులు ఎక్కువ మొత్తంలో వెళ్తున్నాయి అలాగే నిరంతరంగా ప్రకటనల బాధ్యతలను వారికే ఇస్తూ ఉంటే కొంచెం పేరు సర్కులేషన్ తక్కువ ఉన్న చిన్న ప్రింట్ మరియు మీడియా పరిస్థితి ఎలాగా, వారు కూడా గ్రౌండ్ స్థాయిలోనే నిరంతరం తిరుగుతున్నారు అలాగే క్షేత్రస్థాయిలో అవినీతిపై నిఘాను ఉంచి శరీరమంతా కంటై కనిపెడుతూనే ఉన్నారు, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఒక తల్లి వలె పేరు ఉన్నదని పేరు లేనిదని చూడకుండా ఇచ్చే ఆ ప్రకటనలను సామాజిక న్యాయం చేసినట్టుగా అందరికీ ఆ బాధ్యతలను ఇవ్వాలి నిధుల సమీకరణం ఆ ప్రకటనల ప్రచారం సమానంగా జరగాలి, రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం విషయానికి వస్తే గత ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు ప్రింట్ మీడియాకు ఖర్చు చేసింది 1757 కోట్ల రూపాయలు చేసినట్టుగా RTI యొక్క సమాచారం 2014 2018 వరకు టీవీ మరియు ఓటింగ్లకు 300 కోట్ల రూపాయలను తమ తమ ప్రభుత్వ పథకాల ప్రచారానికి భారీగానే నిధులను ఖర్చు చేశాయి 2020 నుంచి 2025 వరకు ప్రింట్ మీడియా యొక్క ఖర్చులు ఇటీవలే విడుదలైన ఒక అధికారిక ఆర్టిఐ నివేదిక ఆధారంగా గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం వార్త పత్రికలలో ప్రింట్ మీడియాలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలు ఖర్చు దాదాపు 663 కోట్లుగా తెలిపింది ఇప్పటి ప్రస్తుత కాంగ్రెస్ 2024 నుండి ప్రస్తుత రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇండ్లు గ్యారెంటీ పథకాలు ఉచిత బస్సు కరెంటు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి భారీగానే ప్రకటనను ఖర్చు చేస్తుంది , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 120 కోట్ల నుండి 150 కోట్ల రూపాయలను కేవలం పేపర్ టీవీలు డిజిటల్ మీడియాకు ప్రకటన రూపేనా వినియోగిస్తుంది, తెలంగాణా అవతరణ దినోత్సవం జూన్ రెండు బడ్జెట్ సమయం, మరియు ఎన్నికల ముందు వరకు ఈ ప్రకటనలు ఖర్చు విపరీతంగా పెరుగుతూ పోతూనే ఉంది, అలాగే కేంద్రం చేస్తున్న ప్రకటనలు ఖర్చులు చూస్తే ప్రింట్ మీడియా గానీ టీవీ చానల్స్ యూట్యూబ్ రేడియో హోటింగులు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లలో 2014 2015 మరియు 2024 2025 వరకు చూసుకుంటే ఈ 11 సంవత్సరాలలో సుమారు 598 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది అంటే రోజుకి కనీసం 1.5 కోట్ల కర్చు ప్రకటనల కోసమే చేస్తుంది, ప్రింట్ మీడియా కి 790 కోట్లు సంవత్సరానికి 120 కోట్లు టీవీ రేడియోకు 936 కోట్లు డిజిటల్ మీడియా లేదా సోషల్ మీడియా గూగుల్ యూట్యూబ్ మీద గత కొన్ని ఏళ్లుగా 270 కోట్ల పైనే ఖర్చు చేస్తూ ఉంది కేంద్ర ప్రభుత్వం, ప్రజల కొరకు ప్రజల చైతన్యం కొరకు వారికి కనీస అవగాహనా కల్పిస్తూ చైతన్య కాంతులను అందిస్తూ, అది అక్షరాల రూపేనా లేదా మాటల రూపేనా అని కాదు అందిస్తున్న ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఈ రెండు బాగుంటేనే వ్యవస్థ బాగుంటుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లో పత్రికలు, టీవీలకు మరియు ప్రకటనకు మరియు సమాచారాన్ని అందరికీ తెలియజేయడం కోసం, ఖర్చు మరియు ప్రకటనల అవకాశాలను సమానంగా పంచాలి అలాగే బడ్జెట్లో ఈ యొక్క నిధులను పెంచాలి ఇంకా మరింత అభివృద్ధి పరంగా ఆర్థిక పరంగా ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ఇంకా మరింతో బాగుపడాలని కోరుకుందాం, ఎందుకంటే జర్నలిజం బ్రతికుంటేనే బ్రతుకులు బాగుంటాయి..



మీ.

- బొల్లం రాజేష్..{సామాజిక కార్యకర్త}

గైడ్లకు విషయ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ అవసరం







అక్షరశక్తి, హనుమకొండ: పర్యాటక రంగంలో రాణించాలంటే టూరిస్ట్ గైడ్లకు స్పష్టమైన విషయ పరిజ్ఞానంతో పాటు మంచి భాష, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఎంతో అవసరమని కాకతీయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్, చరిత్ర విభాగాధిపతి ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ అన్నారు. ప్రభుత్వ పింగిలి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన టూరిస్ట్ గైడ్ సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పర్యాటకులు సందర్శించే ప్రాంతాల భాష, సంస్కృతి, చరిత్రపై గైడ్లకు పూర్తి అవగాహన ఉండాలని, చారిత్రక విశేషాలను ఆకట్టుకునే రీతిలో వివరించే వాక్చాతుర్యం కలిగి ఉండాలని సూచించారు. పింగిలి కళాశాల గతంలో గడిగా ఉండేదని, పింగిలి వంశస్థులు తమ స్వాధీనంలోని గడిని కళాశాలకు అందించారని తెలిపారు. కాకతీయుల కాలం నాటి నిర్మాణాలు, చెరువుల నిర్మాణ విధానం, త్రికూటాలయాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు.జిల్లా పర్యాటక సమాచార అధికారి శివాజీ మాట్లాడుతూ టూరిస్ట్ గైడ్గా శిక్షణతో పాటు మంచి భాషా నైపుణ్యాలు కలిగి ఉంటే పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రాణించవచ్చని అన్నారు. చారిత్రక కట్టడాల ప్రాధాన్యత, వాటి చరిత్రను పర్యాటకులకు వివరించేటప్పుడు గైడ్లు ఒక స్టోరీ టెల్లర్ మాదిరిగా ఆసక్తికరంగా చెప్పాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఒకే అంశానికి పరిమితం కాకుండా విద్యార్థులు తమకు సంబంధించిన వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కోర్సు సమన్వయకర్త, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ సర్టిఫికెట్ కోర్సును నిర్వహించినట్లు తెలిపారు. కోర్సు నిర్వహణకు సహకరించిన కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోర్సులో పాల్గొన్న విద్యార్థినులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐక్యూఏసీ సమన్వయకర్త సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ అరుణ, అధ్యాపకులు జ్యోతి, దీపిక, విద్యార్థినులు పాల్గొన్నారు.

కార్యాలయ ఏర్పాటుకు స్థల పరిశీలన

అక్షరశక్తి, హనుమకొండ: సుబేదారిలోని జిల్లా పరిషత్‌కు సంబంధించిన స్థలం, శిథిలావస్థకు చేరిన భవనాలు, ఖాళీ ప్రదేశాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సోమవారం పరిశీలించారు.హనుమకొండ తహసీల్దార్ కార్యాలయ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా కలెక్టర్ స్థల పరిశీలన చేశారు.క్వార్టర్స్, ఖాళీ స్థలానికి సంబంధించిన వివరాలను జెడ్పీ సీఈఓ శేషాద్రి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు కలెక్టర్‌కు వివరించారు.అందుబాటులో ఉన్న ఖాళీ స్థలంను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలోహనుమకొండ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



చిన్నారుల భద్రతపై అవగాహనకు 'మాట్లాడే బొమ్మ'

అక్షరశక్తి, ములుగు: చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను సులభంగా వివరించేందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమకూర్చిన 'మాట్లాడే బొమ్మ'ను జిల్లా కలెక్టర్ బోర్డాడే హేమంత్ సహదేవరావు సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంలో బొమ్మ పనితీరును పరిశీలించగా, శరీరంలోని నిర్దేశిత భాగాలను తాకినప్పుడు మంచి, చెడు స్పర్శ గురించి బొమ్మ వివరించే విధానాన్ని అధికారులు ప్రదర్శించారు. చిన్నారులకు అవగాహన కల్పించేందుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ అభినందించారు.చిన్నారులకు తమ భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో మాట్లాడే బొమ్మను వినియోగించాలని సూచించారు. అసౌకర్యం కలిగించే



స్పర్శ, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేసేలా చిన్నారుల్లో ధైర్యాన్ని పెంపొందించాలన్నారు. బాల్య వివాహాల నివారణ, బాలల పరిరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలు, జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా రెండు మాట్లాడే బొమ్మలను సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. ఒక బొమ్మను జిల్లా కోర్టుకు, మరోదాన్ని బాల రక్ష భవన్‌లో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పాఠశాలలు, ఇతర అవగాహన సదస్సుల్లో వీటిని ఉపయోగించి మంచి స్పర్శ, చెడు స్పర్శతో పాటు లైంగిక వేధింపులు, బాల్యవివాహాల నిర్మూలనపై చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, పరిరక్షణ అధికారి హరికృష్ణ, సోషల్ కోఆర్డినేటర్ సుమన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

అక్షరశక్తి, హనుమకొండ: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం-327 రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని పల్లా రవీందర్ రెడ్డి భవన్‌లో హనుమకొండ జిల్లా ప్రాంతీయ కార్యవర్గ సమావేశం, ఎన్నికలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించామని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించేందుకు చేసిన పోరాటం విజయవంతమైందన్నారు.కార్మికుల సమస్యల పరిష్కా



రానికి అవసరమైతే సమ్మెకు కూడా వెనుకాడబోమని శ్రీధర్ స్పష్టం చేశారు. కార్మికులకు మెరుగైన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని యాజమాన్యం, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా అన్ని హక్కులు కల్పించేందుకు యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసిందని, దీనికి సంబంధించిన మినిట్స్ త్వరలో వెలువడనున్నాయని తెలిపారు. ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌కు సంబంధించిన ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని చెప్పారు. ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధించగలమని, నాయకులు, కార్యకర్తలు సంఘానికి కట్టుబడి ఉండి దాని బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కంపెనీ అధ్యక్షుడు పి. మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్, కంపెనీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చింతలపూడి సతీష్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మజ్జిగ బుచ్చయ్య గౌడ్, శ్రీనివాసు, రాష్ట్ర నాయకులు జస్వంత్ కుమార్, సునీల్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా ప్రాంతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిట్ల ఓదేలు, కార్యదర్శిగా ధోనికల సదయ్య, ఖజానాదారుగా జి. పోచాలు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి. సునీల్ కుమార్, జె. రమేష్, ప్రధాన ఉపాధ్యక్షులుగా ఎం. శ్రీనివాస్, బి. వెంకటేశ్వర్లు, అదనపు కార్యదర్శిగా కే. సుధాకర్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ బాబా, జి. అశోక్, వి. మహేందర్, సంయుక్త కార్యదర్శిగా ఎస్. రాజు, మహిళా ప్రతినిధిగా సాయిని సంధ్య, జిల్లా కార్యాలయ, మీడియా కార్యదర్శిగా చింతలపూడి సతీష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ప్రజావాణి వినతుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు





అక్షరశక్తి, హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతుల పరిష్కారానికి అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను ఆమె స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న వినతులను సమీక్షించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని, జాప్యం లేకుండా పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లా కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార బాధ్యతను ఒక అధికారికి అప్పగించి, ఆయా దరఖాస్తులపై తీసుకున్న చర్యల నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లను వర్చువల్ విధానంలో సంప్రదించి కలెక్టరేట్‌కు వచ్చిన అర్జీల పరిష్కారంపై కూడా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలకు మొత్తం 254 వినతులు అందాయి. ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర కమిటీ ఎన్నిక

వరంగల్ ఉమ్మడి జిల్లాకు పలు కీలక పదవులు



అక్షరశక్తి, వరంగల్: తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మామిడిపల్లి కుమార్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మామిడిపల్లి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పోరాడుతానని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఈసీ సభ్యుడిగా నల్లబెల్లి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనను ఈసీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదన్న, గౌరవ అధ్యక్షుడు భూపాల్తో పాటు రాష్ట్ర కమిటలోని సభ్యులందరికీ నల్లబెల్లి అనిల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, తాళ్లపల్లి పావని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీలో వరంగల్ ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం దక్కడంపై జిల్లాకు చెందిన ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదన్నతో పాటు రాష్ట్ర కమిటీలో వివిధ పదవుల్లో ఎన్నికైన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమ్మర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు విఘ్నేశ్వరి ఎంపిక



అక్షరశక్తి, హనుమకొండ: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, వరంగల్ ఈస్ట్‌కు చెందిన ద్వితీయ సంవత్సరం బీఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థిని తుడి విఘ్నేశ్వరి ప్రతిష్టాత్మక సమ్మర్ రీసెర్చ్ ఫెలోషిప్ ప్రోగ్రామ్ (SRFP-2026)కు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 184 మంది విద్యార్థుల్లో ఆమె ఒకరు. ఫెలోషిప్‌లో భాగంగా ఐఐటీ గౌహతిలో కెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్ సుభాష్ చంద్ర పాన్ మార్గదర్శకత్వంలో రెండు నెలల పరిశోధన చేశారు. ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రాధిక, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. రాజ్యలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు విలియం కేరి విద్యార్థుల ఎంపిక

అక్షరశక్తి, హనుమకొండ: ఇటీవల భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాల 70వ ఎస్‌జీఎఫ్ఐ స్విమ్మింగ్ పోటీల్లో హనుమకొండలోని విలియం కేరి బాప్టిస్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో ఎస్.కె. చాన్ బాషా 200 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో రజత పతకం సాధించగా, పి. హేమంత్ 150 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో ప్రతిభ కనబరిచాడు.అండర్-14 విభాగంలో బి. మణిదీప్ 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు.ఎంపికైన విద్యార్థులు ఈ నెలలో ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాల పేరును నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్లు డానియేలు బెర్తేసాజర్, డి. మధుకర్ పాల్గొని విజేతలను అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పోతుల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



నల్లాని శ్రీనివాస్ పదవీకాలం పొడిగింపు



అక్షరశక్తి, కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (UCOE) ప్రిన్సిపాల్ & విద్యా విభాగం విభాగాధిపతిగా కొనసాగుతున్న డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగిస్తూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యా విభాగంలో బోధన, అభ్యసనం, పరిశోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కాలంలో ఎం.ఎడ్.లో నాలుగు, బి.ఎడ్.లో ఎనిమిది సెమిస్టర్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో మరో ఏడాది పదవీకాలం పొడిగించిన వైస్‌చాన్సలర్ ఆచార్య కర్రె ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంలకు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో సహకరించిన అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో విద్యా విభాగాన్ని మరింత ఉన్నత ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పత్తి గింజా.....

పసులకోసం కురిసే వానజల్లులు రాగ
పురుడోసుకున్నావే పత్తిగింజా
నేలవల్లంత తడిసింది ముద్దయ్యింది
కారేకన్నీరంత వలికిపాటగ మారింది
కులికిన గడ్డిపరకల కుత్తుకలే
పదునెక్కిన కుడిసెతో తలవాల్చిపోయింది
పురుడోసుకున్నావే పత్తిగింజా

నెర్రెల సందుల్లో నే దాగలేనంటు
నవ్వుతూ వచ్చేవు నా కంటిముందుకు
కొండరాళ్లను సైతం గొడ్రాలువంటుంటే
గులకరాళ్ళతో చెలిమి గుండెల్లో దాచావు
కంటిలోని నలుసు కలుపుమొక్కలనైన
కాలం తీర్పునకు తలవంచాల్సిందేనంటు
కన్నీళ్ళను పెడతావు కరుణచూపిస్తావు
పురుడోసుకున్నావే పత్తిగింజా

సుట్టూర బందాల బందువులే అందరు
సింతకొమ్మల్లో సిలుకలన్నీ కలిసి
సీమంతమే చేస్తుంటే
ఆ నల్లతుమ్మల గజ్జెలసప్పుల్లు
అందాల అందెలకు ఆటంకమేనమ్మ
వేపకొమ్మల సాగసు వెలకట్టలేములే
ఎదలోని సుద్దులను సద్దులేగట్టుకుని
సీరెకొంగుల్లాంటి కొమ్మల్లో దాస్తావు
పురుడోసుకున్నావే పత్తిగింజా

ఏసిన సేతులకు ఎంత సంతోషమొ
ఎదలోన నిన్ను పదిలంగా దాచుకుంటారు
పట్టువస్త్రాంగా మారి పోయే దాస్తావని
మొలకెత్తినావని కిలకిలా నవ్వింది చెల్లి
అదిచూసి మురిసింది మా కన్నతల్లి....



మీ....
- గుంటుక నవ్య
ముదిరాజ్

ఎన్నికల సంఘం తీరుపై 'ఇండియా' కూటమి నిరసన

- **కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలని డిమాండ్**







అక్షరశక్తి, హనుమకొండ: ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటోందని ఆరోపిస్తూ 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయన వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన, స్వయంప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘాన్ని కేంద్రంలోని అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు జరగాలంటే ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, కుడా చైర్మన్ గుండు సుధారాణి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి, టీజేఎస్ అధ్యక్షుడు చిల్లా రాజేంద్ర ప్రసాద్, డీసీసీ మీడియా, కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్, టీపీసీసీ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె.ఆర్. దిలీప్ రాజ్, మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కాసుబోజుల వేణుచారి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ విభాగంలో దీర్ఘకాలిక పోస్టింగులపై ఆరోపణలు

- **బదిలీల అమలుపై సందేహాలు..**
- **వసూళ్ల ఆరోపణలపై విచారణకు డిమాండ్**



అక్షరశక్తి, హనుమకొండ క్రైమ్: ట్రాఫిక్ పోలీసు విభాగంలో విధుల కేటాయింపు, దీర్ఘకాలిక పోస్టింగులు, బదిలీల అమలు, అక్రమ వసూళ్లకు సంబంధించిన ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. రహదారులపై ఎండా, వానా లెక్కచేయకుండా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న సిబ్బంది ఒకవైపు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరికొందరు సిబ్బంది చాలాకాలంగా కార్యాలయాలు, ఉన్నతాధికారుల వద్ద విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తే అదనపు అలవెన్సులు లభిస్తాయనే కారణంతో కొందరు అదే విభాగంలో కొనసాగేందుకు ఆసక్తి చూపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. గన్‌మెన్లు, కోర్టు కానిస్టేబుళ్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా కొందరు దీర్ఘకాలంగా కొనసాగుతున్నారని, దీంతో క్షేత్రస్థాయి సిబ్బందిపై పని భారం పెరుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బదిలీ ఉత్తర్వులు ఉన్నా..
పాత స్థానాల్లోనే విధులా?

ఒకే స్టేషన్‌లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న సిబ్బంది బదిలీల విషయంలోనూ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా బదిలీలు జరిగినప్పటికీ కొందరు సిబ్బంది పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అనధికారిక అనుమతులతో కొనసాగుతున్నారా? లేక బదిలీ ఉత్తర్వుల అమలులో ఏవైనా మినహాయింపులు ఉన్నాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా కాజీపేట ట్రాఫిక్ విభాగానికి సంబంధించి గతంలో పనిచేసిన ఓ కోర్టు కానిస్టేబుల్‌ను ఇతర స్టేషన్లకు కేటాయించినప్పటికీ, అక్కడ చేరకుండా పాత స్థానంలోనే కొనసాగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత బదిలీ ఉత్తర్వులు, విధుల్లో చేరిన తేదీలు, కొనసాగింపునకు ఉన్న అనుమతులను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

డ్రంకెన్ డ్రైవ్.. భారీ వాహనాలపై వసూళ్ల ఆరోపణలు

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో అధికారిక జరిమానా కంటే అధిక మొత్తంలో వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. వసూలైన మొత్తంలో కొంత మాత్రమే అధికారికంగా చెల్లించి, మిగతా మొత్తాన్ని పంచుకుంటున్నారనే ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరగాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అలాగే పట్టణంలోకి భారీ వాహనాల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను ఆసరాగా చేసుకుని కొందరు రవాణా సంస్థల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుని వాహనాలను అనుమతిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యాపార సంస్థలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ తదితరాల నుంచి కూడా నెలవారీ వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో చలాన్ల వివరాలు, అధికారిక రశీదులు, కేసుల నమోదు, వాహనాల ప్రవేశ అనుమతులు, తనిఖీల రికార్డులను పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డుపై విధులు కొందరికే.. కనీస సౌకర్యాలేవి?

మహిళా కానిస్టేబుళ్లతో పాటు పలువురు సిబ్బంది రహదారులపై విధులు నిర్వహిస్తుండగా, మరికొందరికి క్షేత్రస్థాయి విధుల నుంచి మినహాయింపు లభిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులకు సన్నిహితంగా ఉన్న సిబ్బందికి కార్యాలయ విధులు కేటాయిస్తూ, ఇతరులతో మాత్రం రోడ్లపై ఎక్కువసేపు విధులు నిర్వహింపజేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ట్రాఫిక్ సిబ్బందికి విశ్రాంతి, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందనే డిమాండ్లు ఉన్నాయి. విధుల కేటాయింపు, బదిలీ ఉత్తర్వులు, డ్రంకెన్ డ్రైవ్ కేసుల చెల్లింపులు, భారీ వాహనాల అనుమతులు, ఫిర్యాదులపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని పలువురు కోరుతున్నారు. నిబంధనల అమలుతో పాటు పారదర్శక పర్యవేక్షణ ఉంటే ట్రాఫిక్ విభాగంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అంటున్నారు.

GUEST COLUMN

ఏఐ యుగంలో మనిషి హక్కులు – గురువు గౌరవం



- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
ramkishore.1504@gmail.com

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్-ఏఐ) మన జీవితాల్లోకి చాలా వేగంగా ప్రవేశిస్తోంది. విద్య, వైద్యం, జర్నలిజం, పరిశోధన, వ్యాపారం, కళలు, సాహిత్యం ఇలా దాదాపు ప్రతి రంగంపైనా దాని ప్రభావం కనిపిస్తోంది. ఏఐ మనిషి పనిని వేగంగా చేయగలదు, పెద్ద మొత్తంలో సమాచారాన్ని క్షణాల్లో విశ్లేషించగలదు, ఎన్నో రకాల రచనలు తయారు చేయగలదు. ఈ సామర్థ్యాలు ఉపయోగకరమైనవే. కానీ సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా, దాని వెనుక ఉన్న మనిషి హక్కులు, శ్రమ, గౌరవం కూడా అంతే ముఖ్యమైనవని మర్చిపోవద్దు.

ఒక రచయిత ఒక పుస్తకం రాయడానికి నెలలు, కొన్నిసార్లు సంవత్సరాలు కష్టపడతాడు. ఒక నవల వెనుక అతని అనుభవం, ఒక కవిత వెనుక అతని భావోద్వేగం, ఒక పరిశోధనా గ్రంథం వెనుక ఎన్నో పుస్తకాలు, పత్రాలు, ఆలోచనలు ఉంటాయి. ఒక వార్తా కథనం వెనుక జర్నలిస్టు చేసిన పరిశోధన ఉంటుంది. ఒక ఫొటో వెనుక ఫొటోగ్రాఫర్ క్రియేటివిటీ దృష్టి కోణం ఉంటుంది. ఒక సినిమాలో ఒక పాట వీనులకు విందుగా రావటానికి, పాట వెనుక రచయిత భాష, భావన కృషి , దర్శకుని కథా, సన్నివేశాన్ని వివరించటం, సంగీత దర్శకుడు బాణీ సమకూర్చారటం, వివిధ వాద్యకారు ప్రతిభ , కళాకారుల,గాయనీ, గాయకుల స్వర మాధుర్యం ఇవన్నీ మానవ శ్రమ ఫలితాలే.

అయితే ఏఐ వ్యవస్థలకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే అపారమైన సమాచారంలో ఈ మానవ సృజనల పాత్ర ఏమిటి? ఇంటర్నెట్‌లో ఒక రచన అందుబాటులో ఉందని మాత్రమే దాన్ని ఏఐ శిక్షణకు స్వేచ్ఛగా ఉపయోగించుకోవచ్చా? రచయిత అనుమతి అవసరమా? ఉపయోగిస్తే అతనికి పారితోషికం లేదా రాయల్టీ ఇవ్వాలా? ఇవి ఇక కేవలం రచయితల ప్రశ్నలు కావు. పత్రికలు, వార్తా సంస్థలు, ఫొటోగ్రాఫర్లు, సంగీతకారులు, చిత్రకారులు, పరిశోధకులు, అనువాదకులు వంటి సృజనాత్మక రంగాలన్నింటినీ ప్రభావితం చేసే ప్రశ్నలు.

ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. ఇంటర్నెట్‌లో ఒక రచన కనిపించడం, దాని హక్కులు అందరికీ వచ్చేయడం రెండూ ఒకటి కాదు. రచయిత తన రచనను ఆన్‌లైన్‌లో ఉంచినంత మాత్రాన దానిపై ఉన్న మేధో సంపత్తి హక్కులు అంతరించిపోవు. భారతదేశంలోని కాపీరైట్ వ్యవస్థ కూడా అసలు సాహిత్య, కళా, సంగీత రచనలకు రక్షణ కల్పిస్తుంది. అయితే ఏఐ శిక్షణ వంటి కొత్త సాంకేతిక వినియోగాలను ప్రస్తుత చట్టాలు పూర్తిగా ఊహించి రూపొందించబడలేదు. అందువల్ల కొత్త సాంకేతికతకు సరిపోయే స్పష్టమైన నియమాలు అవసరం.

ఒక పాఠకుడు రచయిత పుస్తకాన్ని కొనుగోలు చేసి చదవడం ఒక విషయం. అదే పుస్తకాన్ని భారీ స్థాయిలో డిజిటల్‌గా సేకరించి, ఒక వాణిజ్య ఏఐ వ్యవస్థకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించడం మరో విషయం. మొదటి సందర్భంలో రచయిత తన రచనను పాఠకుడితో పంచుకుంటున్నాడు. రెండో సందర్భంలో అదే రచన ఒక సాంకేతిక సంస్థకు ఆర్థిక విలువ కలిగించే ముడిసరుకుగా మారవచ్చు. కాబట్టి ఈ రెండు పరిస్థితులను ఒకే కొలమానంతో చూడాలా? లేదా? అనే ప్రశ్నలకు చట్టం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సి ఉంది.

ఏఐ తయారు చేసే ఫలితాల విషయంలో కూడా ఇదే జాగ్రత్త అవసరం. ఒక రచయిత శైలిని పోలిన రచన తయారు చేయడం, అసలు రచనలోని ప్రత్యేక భాగాలను దాదాపు యథాతథంగా తిరిగి ఇవ్వడం ఒకటే కాదు. ఒక పుస్తకంలోని పేరాలు, ఒక వార్తా కథనంలోని వాక్యాలు లేదా ఒక ప్రత్యేకమైన సృజనను పెద్ద మొత్తంలో తిరిగి ఉత్పత్తి చేస్తే కాపీరైట్ సమస్య తలెత్తవచ్చు. “యంత్రం రాసింది” అని చెప్పడం వల్ల దాన్ని ఉపయోగించిన మనిషి బాధ్యత నుంచి పూర్తిగా తప్పించుకోలేడు.

ఈ నేపథ్యంలో రచయితలు ఏఐకి వ్యతిరేకంగా నిలబడటం కంటే, ఏఐ వినియోగానికి న్యాయమైన నియమాలు కావాలని కోరడం మరింత ప్రయోజనకరం. సాంకేతిక అభివృద్ధిని ఆపడం సాధ్యం కాదు; ఆపాల్సిన అవసరం కూడా లేదు. కానీ మానవ సృజనను ఉచిత ముడిసరుకుగా మార్చి, దాని నుంచి లాభాలు పొందడం మాత్రమే అభివృద్ధి కాదు. రచయిత తన రచనను ఏఐ శిక్షణకు ఉపయోగించడానికి అనుమతిస్తే తగిన పారితోషికం లభించాలి. అనుమతించకపోతే తన అభిప్రాయాన్ని నమోదు చేసుకునే అవకాశం ఉండాలి. ఎవరు ఏ కంటెంట్‌ను, ఏ ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నారు, దాని నుంచి ఎవరు లాభపడుతున్నారు అన్నది పారదర్శకంగా ఉండాలి.

ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ-కాపీరైట్ కమిటీ సూచించిన విస్తృత లైసెన్స్ విధానం, వాణిజ్య ఏఐ వ్యవస్థల నుంచి రాయల్టీ చెల్లింపు, ఆ రాయల్టీలను హక్కుదారులకు చేరేలా ఒక కేంద్రీకృత వ్యవస్థ వంటి ఆలోచనలు చర్చకు వచ్చాయి. ఇటువంటి విధానాలు అమలులోకి వస్తే సాంకేతిక అభివృద్ధి, సృజనాత్మక హక్కుల మధ్య కొంత సమతుల్యత సాధించే అవకాశం ఉంటుంది. ఢిల్లీ హైకోర్టులో జరిగిన ఏఎన్ఐ-ఓపెన్ఏఐ వివాదం కూడా ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చింది. అయితే న్యాయపరమైన ఈ అంశాల్లో తుది నిర్ణయం వచ్చే వరకు మధ్యంతర అభిప్రాయాలను అంతిమ చట్టంగా చూడటం సరైంది కాదు.

ఏఐ ప్రభావం రచయితలతో ఆగిపోదు. అది విద్యా రంగంలోనూ పెద్ద మార్పును తీసుకొస్తోంది. ఒకప్పుడు తరగతి గదిలో ఉపాధ్యాయుడే జ్ఞానానికి ప్రధాన మూలం. గురువు చెప్పేది విని, నోట్స్ రాసుకుని, పరీక్షలో గుర్తున్నది రాయడం సాధారణ పద్ధతి. ఇప్పుడు విద్యార్థి మొబైల్‌లోనే కొన్ని సెకన్లలో పాఠానికి సారాంశం, గణిత సమస్యకు పరిష్కారం, వ్యాసం, అనువాదం, ప్రెజెంటేషన్ వంటి అనేక విషయాలను పొందగలుగుతున్నాడు.

అందువల్ల ఉపాధ్యాయుడి పాత్ర తగ్గిపోవడం కాదు; అది మారుతోంది. ఇక గురువు కేవలం సమాచారం చెప్పేవాడిగా ఉంటే సరిపోదు. విద్యార్థికి దొరికిన సమాచారంలో ఏది నిజం, ఏది తప్పు, ఏది ఉపయోగకరం, ఏది ప్రమాదకరం అన్నది గుర్తించే సామర్థ్యాన్ని పెంచాలి. “ఏం చదవాలి?” అనే ప్రశ్నతో పాటు “దీన్ని ఎందుకు నమ్మాలి?” అనే ప్రశ్నను కూడా విద్యార్థి అడిగేలా చేయాలి.

భారతీయ విద్యార్థుల విషయంలో ఇది మరింత అవసరం. మన విద్యా వ్యవస్థలో పరీక్షలు, మార్కులు, ర్యాంకులు, ఉద్యోగ పోటీకి ఎక్కువ ప్రాధాన్యం ఉంది. ఈ పరిస్థితిలో ఏఐని స్వయంగా ఆలోచించడానికి ఉపయోగించకుండా, తన బదులు ఆలోచించే యంత్రంగా ఉపయోగించే ప్రమాదం ఉంది. అసైన్‌మెంట్‌ను ఏఐతో రాయించి తాను చదవకుండా సమర్పించడం, పరీక్షకు సిద్ధం కావడానికి సమాధానాలను యంత్రం నుంచి తెచ్చుకోవడం, ఏఐ ఇచ్చిన సమాచారాన్ని పరిశీలించకుండా నమ్మడం వంటి అలవాట్లు విద్యార్థి ఆలోచనా శక్తిని బలహీనపరుస్తుంది.

ఇక్కడ ఉపాధ్యాయుడి బాధ్యత చాలా ముఖ్యమైనది. విద్యార్థులకు మొదట నేర్పాల్సిన విషయం—ఏఐ నిజానిజాలను నిర్ధారించే యంత్రం కాదు. ఏఐకి మనిషిలా నిజం, అబద్ధం పైన అవగాహన ఉండదు. అది తనకు అందుబాటులో ఉన్న సమాచారంలోని నమూనాలను ఆధారంగా చేసుకుని సమాధానాన్ని రూపొందిస్తుంది. అందుకే కొన్నిసార్లు లేని వ్యక్తుల పేర్లు, కల్పిత సంఘటనలు, తప్పు గణాంకాలు, పనిచేయని లింకులు కూడా ఎంతో నమ్మకంగా ఇవ్వగలదు. ఏఐలో కనిపించే ఈ తప్పు సమాచారాన్ని సాధారణంగా “హాల్యూసినేషన్” అంటారు.

అందువల్ల విద్యార్థి ఏఐ ఇచ్చిన ప్రతి సమాధానాన్ని ఒకసారి పరిశీలించాలి. పుస్తకం, అధికారిక వెబ్‌సైట్, విశ్వసనీయ పరిశోధనా పత్రం లేదా ఇతర ఆధారాలతో ధృవీకరించాలి. ఏఐ ఇచ్చిందని ఒక సమాచారం నిజం కాదు. ఏఐని ఉపయోగించగలగడం కంటే, ఏఐ ఇచ్చిన సమాచారాన్ని ప్రశ్నించగలగడం గొప్ప విద్య.

మరో ముఖ్యమైన అంశం వ్యక్తిగత గోప్యత. విద్యార్థులు తమ పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత గుర్తింపు వివరాలు, కుటుంబ సమాచారం, పాఠశాల లేదా కళాశాల రికార్డులు వంటి సున్నితమైన సమాచారాన్ని ఏఐ సాధనాల్లో నిర్లక్ష్యంగా నమోదు చేయకూడదు. ఏఐని ఉపయోగించేటప్పుడు మన సమాచారం ఎక్కడికి వెళ్తుంది, దాన్ని ఆ సేవ ఎలా ఉపయోగిస్తుంది అనే విషయాలపై అవగాహన ఉండాలి. డిజిటల్ విద్య అంటే కేవలం సాంకేతిక సాధనాన్ని ఉపయోగించడం కాదు; దాన్ని సురక్షితంగా ఉపయోగించడం కూడా.

అదే విధంగా ఏఐ ఇచ్చిన ఫలితానికి చివరి బాధ్యత కూడా మనిషిదే. ఒక విద్యార్థి ఏఐ సమాధానాన్ని ఉపయోగించి పరీక్ష రాసినా, ఒక రచయిత ఏఐతో వ్యాసం తయారు చేసినా, ఒక సంస్థ ఏఐ ఆధారంగా నిర్ణయం తీసుకున్నా, తప్పు జరిగితే “యంత్రం అలా చెప్పింది” అనేది పూర్తి సమాధానం కాదు. నిర్ణయం తీసుకున్న మనిషే దాని బాధ్యత వహించాలి. అందుకే విద్యార్థులకు ఒక సులభమైన నియమం నేర్పాలి: ఏఐని ఉపయోగించండి; కానీ మీ బుద్ధిని దానికి అప్పగించకండి.

ఏఐ ఉపాధ్యాయుడి స్థానాన్ని పూర్తిగా తీసుకోవడం కంటే, ఉపాధ్యాయుడి పనిని మార్చే అవకాశం ఎక్కువ. పునరావృత పనులు, సాధారణ మూల్యాంకనం, పాఠ్య ప్రణాళికలోని కొన్ని పనులను ఏఐ నిర్వహిస్తే, ఉపాధ్యాయుడికి విద్యార్థులతో మాట్లాడటానికి, వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి, ప్రోత్సహించడానికి ఎక్కువ సమయం లభించవచ్చు. విద్యార్థి ముఖంలో కనిపించే ఆందోళనను గమనించడం, నిరుత్సాహంలో ఉన్నప్పుడు ధైర్యం చెప్పడం, తప్పును సరిదిద్దడం, మంచి విలువలను నేర్పడం, క్రమశిక్షణతో పాటు మానవత్వాన్ని పెంచడం వంటి పనులకు యంత్రం పూర్తిగా ప్రత్యామ్నాయం కాలేదు.

కొన్ని విద్యాసంస్థలు ఈ మార్పును అర్థం చేసుకుని ఏఐని పూర్తిగా నిషేధించకుండా బాధ్యతాయుతంగా ఉపయోగించే విధానాలను ప్రయోగిస్తున్నాయి. ఇంద్రప్రస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐఐటీఢిల్లీ) ఎంపిక చేసిన పరీక్షలు, అసైన్‌మెంట్లలో జనరేటివ్ ఏఐ వినియోగాన్ని అనుమతిస్తూ, విద్యార్థులు ఉపయోగించిన ప్రాంప్ట్‌లను కూడా సమర్పించే విధానాన్ని అనుసరిస్తోంది. అక్కడ కేవలం తుది సమాధానాన్ని కాకుండా ప్రశ్నను ఎలా రూపొందించారు, ఎలా ఆలోచించారు, ఏఐ ఇచ్చిన సమాధానాన్ని ఎలా పరిశీలించి మెరుగుపరిచారు అన్నదానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

అయితే ఏఐ విద్యలోకి రావడం అందరికీ సమానంగా జరగాలి. నగరాల్లోని సంపన్న విద్యార్థులకు మంచి పరికరాలు, వేగవంతమైన ఇంటర్నెట్, ఏఐ సాధనాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లభిస్తే, గ్రామీణ మరియు పేద కుటుంబాల విద్యార్థులు వెనుకబడకూడదు. లేకపోతే ఏఐ విద్యా అసమానతలను తగ్గించకుండా కొత్త అసమానతలను సృష్టించవచ్చు. మూల వ్యాసం కూడా ఈ డిజిటల్ అంతరాన్ని ముఖ్యమైన సవాలుగా గుర్తిస్తోంది.

చివరికి ప్రశ్న ఏఐ మనిషిని భర్తీ చేస్తుందా అనేది కాదు. మనిషి ఏఐని ఏ విధంగా ఉపయోగిస్తాడు అనేదే అసలు ప్రశ్న. రచయితల సృజనను అనుమతి లేకుండా ఉచిత ముడిసరుకుగా మార్చకూడదు. ఉపాధ్యాయుడిని కేవలం సమాచారాన్ని చెప్పే వ్యక్తిగా చూడకూడదు. విద్యార్థి తన ఆలోచనను ఏఐకి అప్పగించకూడదు. సాంకేతిక తకు వేగం అవసరం; కానీ ఆ వేగానికి న్యాయం, బాధ్యత, మానవత్వం తోడవ్వాలి.

ఏఐ పుస్తకం రాయగలదు కానీ ఆ పుస్తకం వెనుక ఉన్న జీవితాన్ని అనుభవించదు. సమాధానం ఇవ్వగలదు కానీ ఆ సమాధానం నిజమా కాదా అనే బాధ్యత తీసుకోదు. పాఠాన్ని వివరించగలదు కానీ విద్యార్థి మనసును గురువులా చదవదు. అందుకే భవిష్యత్తు మనిషిని యంత్రంలా మార్చే విద్య కాదు; యంత్రాన్ని ఉపయోగిస్తూ కూడా తన వివేకాన్ని, సృజనాత్మకతను, మానవత్వాన్ని కాపాడుకునే విద్య కావాలి.


ఏఐకి జ్ఞానం అవసరం. కానీ ఆ జ్ఞానానికి మూలమైన మనిషికి హక్కులు కూడా అవసరం. ఏఐకి ఉపాధ్యాయుడి సహాయం అవసరం. కానీ ఉపాధ్యాయుడి గౌరవాన్ని ఏఐ భర్తీ చేయకూడదు. సాంకేతికత మనిషి కోసం ఉండాలి—మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. ఇదే ఏఐ యుగంలో మన ముందున్న అసలు పరీక్ష.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.

అక్షరశక్తి Evening Daily
6
సోమవారం, 05 అక్టోబర్ 2026
Telugu Trending News

మా లక్ష్యం జన తెలంగాణ

అక్షరశక్తి, ప్రధానప్రతినిధి:
ఒకవైపు స్వాతంత్ర్యోద్యమ నేపథ్యం ఉన్న కుటుంబం.. మరోవైపు చిన్నతనం నుంచే వామపక్ష భావజాల ప్రభావం.. అన్న మురళీమోహన్‌రెడ్డి అడుగుజాడల్లో ఉద్యమ బాట.. 14 ఏళ్ల ప్రాయంలోనే అండర్‌గ్రౌండ్ జీవితం.. అత్యవసర పరిస్థితుల సమయంలో జైలు జీవితం.. అనంతరం పీపుల్స్‌వార్ ఉద్యమంలో దళసభ్యుడి నుంచి సెంట్రల్ కమిటీ సభ్యుడి వరకు వివిధ బాధ్యతలు.. అనారోగ్య కారణాలతో 2008లో జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీల భాగస్వామ్యం.. ఇప్పుడు అదే ఉద్యమ నేపథ్యం నుంచి మరో రాజకీయ ప్రయాణానికి శ్రీకారం చుడుతున్నట్లు మాజీ మావోయిస్టు నేత, తెలంగాణ ఉద్యమకారుడు లంకా పాపిరెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజలు ఆశించిన మార్పు పూర్తిస్థాయిలో రాలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ఆయన.. ప్రజల మౌలిక సమస్యలైన విద్య, వైద్యం, ఉపాధిని కేంద్రంగా చేసుకుని కొత్త రాజకీయ వేదికను నిర్మించనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామిక పద్ధతిలో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని, తెలంగాణను లక్ష్యంగా చేసుకుని 'జన తెలంగాణ' దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని, ప్రజాస్వామికవాదులు, వివిధ వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లంకా పాపిరెడ్డి తన ఉద్యమ ప్రస్థానం, తెలంగాణ ఉద్యమ అనుభవాలు, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...



తెలంగాణ ఉద్యమంలో...

నేను బయటకు వచ్చే టప్పటికీ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమం జోరుగా నడుస్తోంది. 2009 నుంచి తెలంగాణ ఉద్యమంలో నేను కూడా పాల్గొన్నా. క్షేత్రస్థాయిలో పనిచేసిన. అనేక ప్రాంతాలు తిరిగిన. మరోవైపు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అనేక వ్యాసాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లిన. ఈ క్రమంలో నన్నుకూడా పలు పార్టీలు ఆహ్వానించాయి. తమతో కలిసి పనిచేయాలని కోరాయి. కానీ.. నేను ఎక్కడికీ వెళ్లలేదు. ఎవరితోనూ కలవలేదు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత పాలకుల తీరువల్ల తెలంగాణ పరిస్థితిలో పెద్దగా మార్పేమీ రాలేదు. ఏ ఆకాంక్షలతో అయితే.. కొట్లాడి, త్యాగాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నామో.. అవి నెరవేరలేదు. ప్రజల జీవితాల్లో మార్పేమీ రాలేదు. గ్రామాల్లో భయంకరమైన అప్రత్యక్ష నిరుద్యోగం ఉంది.

సంక్షోభంలో అనేక రంగాలు

తెలంగాణలో అనేక రంగాలు సంక్షోభంలో పడిపోయాయి. ప్రధానంగా వ్యవసాయం సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పరిశ్రమలు ఏమాత్రమూ అభివృద్ధి చెందలేదు. విద్య, వైద్యం, ఉపాధి పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఇక్కడ ఉన్నదల్లా కేవలం సర్వీస్ సెక్టార్. అది కూడా మనదికాదు.. వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందకుండా కేవలం సర్వీస్ సెక్టార్‌నే చూపుతూ.. అది కూడా మనదికాని సర్వీస్ సెక్టార్ చూపుతూ.. దానినే అభివృద్ధి అని చెబుతూ.. ప్రజల్ని మోసం చేస్తున్నారు. పాలకులు కమీషన్ ఏజెంట్లుగా మారిపోయారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. ఇంతటి దారుణ పరిస్థితుల్లో ఉన్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దానికోసం ప్రత్యేకమైన కార్యాచరణతో జనంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నాం.



1981లో మళ్లీ యూజీ..

1978లో జగిత్యాల జైత్రయాత్రతో మళ్లీ ఉద్యమం ఊపందుకుంది. విద్యార్థులు, యువత విప్లవోద్యమంలో వస్తున్నారు. ఆ సమయంలో నేను డైరెక్టుగా పదో తరగతి పరీక్షలు రాసి, ఉత్తీర్ణత సాధించా. అనంతరం వరంగల్ ఎల్బీ కళాశాలలో ఇంటర్‌లో చేరిన. ఉద్యమంలో చురుగ్గా పాల్గొనే క్రమంలో తీవ్ర నిర్బంధం పెరిగింది. దీంతో 1981లో మళ్లీ అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిన. ఇక అప్పటి నుంచి పీపుల్స్‌వార్ (మావోయిస్టు పార్టీ)లో అనేక దశల్లో పనిచేసిన. దళసభ్యుడిగా, కమాండర్‌గా, జిల్లా కార్యదర్శిగా, సెంట్రల్ కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టిన. 2003 వరకు చత్తీస్‌ఘడ్ బస్తర్, ఆ తర్వా త హర్యాన తదితర ప్రాంతాల్లో బాధ్యతలు చేపట్టిన. అనేక ప్రజాసమస్యలు, ఉద్యమాలపై అధ్యయనం చేసిన. అనారోగ్య కారణాలతో 2008లో అప్పటి హోంశాఖ మంత్రి జానారెడ్డి ముందు లొంగిపోయిన.

ప్రజా సమస్యలే ఎజెండా.. విద్య, వైద్యం, ఉపాధిపై పోరాటం

తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదు.. పాలకులు కమీషన్ ఏజెంట్లుగా మారారు

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక

ఉమ్మడి జిల్లాల కేంద్రంగా సన్నాహక సమావేశాలు పెడుతున్నాం..

ప్రజాస్వామికవాదులందరినీ కలుపుకొంటాం

రెండు మూడు నెలల్లో పార్టీ పేరు ఖరారు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సన్నాహాలు చేస్తున్నాం.

మాజీ మావోయిస్టు నేత, తెలంగాణ ఉద్యమకారుడ లంకా పాపిరెడ్డి

తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్

కొత్త పార్టీ పెడుతున్నాం..

తెలంగాణను కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు.. మోసం చేస్తున్నాయి. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెడుతున్నాయి. ఈ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామిక పద్ధతిలో ఒక రాజకీయ పార్టీ పెడుతున్నాం. ప్రజాస్వామికవాదులందరినీ కలుపుకుపోతాం. ఒక ప్రాంతీయ పార్టీగా జన తెలంగాణ మా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఈ మేరకు తెలంగాణ వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్‌లో సమావేశాలు చేపట్టాం. అన్నివర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధితోపాటు విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా మా కార్యాచరణ ఉండబోతోంది. ఈ రంగాలు బాగుంటేనే ప్రజల బతుకులు బాగుపడుతాయి. ప్రజల్ని చైతన్యపర్చుతాం. ప్రజా ఉద్యమాలను నిర్మిస్తాం. ఏ ఆకాంక్షల కోసమైతే త్యాగాలు చేసి, తెలంగాణ సాధించామో.. వాటిని సాధించే దిశగా అడుగులు వేయబోతున్నాం. రానున్న రెండు మూడు నెలల్లో పార్టీ పేరు కూడా పూర్తిస్థాయిలో ఖరారు అయ్యే అవకాశాలు ఉన్నాయి. వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పోటీ చేసి, పట్టభద్రులకు దగ్గరకావాలన్న లక్ష్యం ప్రస్తుతం మా ముందున్నది.

విద్య, వైద్యం, ఉపాధి కావాలి..

ప్రజలకు అవసరమైన అత్యంత మౌలిక రంగాలు విద్య, వైద్యం, ఉపాధి. ఈ మూడు రంగాలు కూడా ప్రస్తుతం తెలంగాణ దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. విద్యారంగాన్ని ఈ పాలకులు నాశనం చేశారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని గాలికి వదిలేసారు. మొత్తం కూడా కార్పొరేట్ మాఫియా చేతిలో పడిపోయింది. ఇక ఉపాధి రంగం మొత్తమే దెబ్బతిన్నది. ఈ ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముప్పై ఏళ్లు వచ్చినా.. యువతకు ఉద్యోగం లేదు.. ఉపాధి లేదు. అందుకే ప్రజలను మళ్లీ చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది. విద్య, వైద్యం, ఉపాధి కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నాం. ఇక్కడ డబ్బిక్కటే ప్రధానం కాదు.. మనం నిజాయితీగా పనిచేస్తే.. ప్రజలే కాపాడుకుంటారు. ప్రజలే ఉద్యమాలు నిర్మిస్తారు. ఇది చరిత్ర చెప్పిన సత్యం.



జన్మ చిన్నాలుతో

అన్న మురళీమోహన్ ఎన్‌కౌంటర్ తర్వాత మా నాన్న మమ్మల్ని వరంగల్ నుంచి ఇంటికి తీసుకెళ్లాడు. ఇక్కడే ఉంటే మీరు కూడా ఉద్యమాలంటూ వెళ్తారు.. అంటూ తీసుకెళ్లాడు. అయితే.. మురళీమోహన్‌రెడ్డి తమ్ముడు పాపిరెడ్డి కూడా చాలా యాక్టివ్‌గా ఉంటాడు.. పనిచేస్తాడు.. అని జన్ము చిన్నాలు తెలుసుకొని, నా కోసం వచ్చాడు. ఇంటి దగ్గర కాకుండా, మా చెలక వద్ద కలిసేవారు. ఎప్పటికప్పుడు పుస్తకాలు తెచ్చి ఇచ్చేవాడు. ఈ పుస్తకాలను ఇంట్లో ఎవరికీ కనిపించకుండా దాచిపెట్టి చదుకునేవాడిని. ఒకసారి మా అమ్మ ఇల్లు ఊడ్చుతుంటే.. ఆ పుస్తకాలను చూసింది. భయంతో నాన్నకు చెప్పింది. అయినా.. ఉద్యమం వైపే అడుగులు వేసాను. ఈ క్రమంలో 1976లోనే నేను కూడా అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిన. అప్పుడు నా వయస్సు సుమారు 14 ఏళ్లు. అనేక గ్రామాలు తిరుగుతున్న క్రమంలో 1976 నవంబర్‌లో పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు నెలల పాటు అనేక పోలీస్‌స్టేషన్లు తిప్పిండ్లు. హన్మకొండ, మట్టెవాడ, గీసుగొండ, నర్సంపేట పోలీస్ స్టేషన్లలో తిప్పారు. జైల్లో మూడు నెలలు ఉన్నా. నన్ను బాల ఖైదీగా, ఉద్యమకారులతో కాకుండా మరో బ్యారక్‌లో ఉంచారు. అప్పుడు నాకోసం కూడా ఇతర బ్యారక్‌లో ఉన్న గణపతి, కిషన్ జీ, నల్ల ఆదిరెడ్డి, మల్లా రాజిరెడ్డి, సాహు, అల్లం నారాయణ తదితర నాయకులందరూ డిమాండ్ చేశారు. బాలుడే కావొచ్చుగానీ.. రాజకీయ ఖైదీగా గుర్తించి, తమ బ్యారక్‌లోకి పంపాలని కోరారు. చివరకు 1977లో ఇందిరాగాంధీ ఓటమి తర్వాత విడుదల చేశారు.

చిన్నపెద్దనాన్న నుంచే..

అయితే, మా చిన్నపెద్దనాన్న నుంచి కమ్యూనిస్టు భావజాలానికి మేం దగ్గరయ్యాం. ముందుగా 7 వ తరగతి నుంచే మా పెద్దన్న మురళీమోహన్‌రెడ్డి కమ్యూనిజం గురించి తెలుసుకోవడానికి వామపక్షాల మీటింగ్‌లకు వెళ్లాడు. విశాలాంధ్ర పుస్తకాలు, శ్రామికవర్గ ప్రచురణలు చదివేవాడు. కమ్యూనిజం అంటే.. వర్గరహిత సమాజమని, దోపిడీ, పీడనలేని, కులాలుగా, మతాలుగా, పేదలుగా, ధనికులుగా కాదు.. ప్రజలందరూ ఒక్కటిగా జీవించే అందమైన ప్రపంచమని తెలుసుకున్నాడు. గద్దర్ మీటింగ్.. ఇలా అనేక కార్యక్రమాలతో ఆజంజాహిమిల్స్ నాయకుడు గోవి రాజీరుతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో 1975లో వరంగల్ ఎల్బీ కళాశాలలో ఆర్ ఎస్‌యూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అయ్యాడు. నిర్బంధం ఎక్కువ కావడంతో మా అన్న మురళీమోహన్‌రెడ్డి 1975 మార్చిలో పార్టీ ఫుల్‌టైమర్‌గా యూజీ అయ్యాడు. ఈ క్రమంలో ఇదంతా వద్దంటూ అన్నను మానాన్న ఒకటిరెండు సార్లు ఇంటికి తీసుకొచ్చాడు. అయినా తాను నమ్మిన దాని కోసం ముందుకు వెళ్లాడు. ఆ తర్వాత కొంత కాలానికే.. ఎమర్జెన్సీ సమయంలో 1975, జూలై 25న మెదక్ జిల్లా గిరాయిపల్లి ఎన్‌కౌంటర్‌లో మా అన్న అమరుడయ్యాడు. అప్పుడు ఆయన వయస్సు 19 ఏళ్లు.

నాన్న స్వాతంత్ర్య సమరయోధుడు

మాది దామెర మండలం తక్కళ్లపాడు. పుట్టి పెరిగింది వరంగల్ ఆజంజాహి మిల్స్ కాలనీ పక్కన ఉన్న గాంధీనగర్. అమ్మానాన్న లక్ష్మీకాంతం - అనంతరెడ్డి. నాన్న స్వాతంత్ర్యసమరయోధుడు. ఆనాడు విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి దగ్గరగా ఉండేవారు. కానీ, మా చిన్న పెద్దనాన్న కమ్యూనిస్టు. కమ్యూనిస్టు భావజాలంతో ఉండేవారు. కాంగ్రెస్ నుంచి మా నాన్న, కమ్యూనిస్టుల నుంచి చిన్నపెద్దనాన్న ఇద్దరూ ఆంధ్రమహాసభలో ఉన్నారు. మేము ముగ్గురు అన్నదమ్ములం. నాతోపాటు పెద్దన్న మురళీమోహన్, తమ్ముడు. నేను వరంగల్‌లోనే వాణినికేతన్ స్కూల్‌లో 8వ తరగతి వరకు చదువుకున్నాను. మాది వ్యవసాయ కుటుంబం. భూమి కూడా సుమారు 80 ఎకరాల దాగా ఉండేది.